

మంత్రి కేటీఆర్‌ను కలిసిన బాగ్‌అంబర్‌పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, గంద్ర మోహన్‌రావు

## కలిసికట్టుగా పని చేయండి..
# కాలేరును గెలిపించండి

- బీఆర్‌ఎస్ అసంతృప్త నేతలకు మంత్రి కేటీఆర్ భరోసా

అంబర్‌పేట, నవంబర్ 1 : అంబర్‌పేట నియోజకవర్గం నుంచి మరోసారి కాలేరు వెంకటేశ్‌కు సీఎం కేసీఆర్ పార్టీ టికెట్టు ఇచ్చారని, అందరూ కలిసికట్టుగా పనిచేసి రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి కేటీఆర్ నియోజకవర్గం అసంతృప్త నేతలకు సూచించారు. గత కొంత కాలంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు దూరంగా ఉంటున్న కొందరు పార్టీ నేతలను ఇటీవల పార్టీ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జిగా నియమితులైన గంద్ర మోహన్‌రావు కలిసి బుజ్జగించారు. బుధవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఇన్‌చార్జి గంద్ర మోహన్‌రావు పార్టీ సీనియర్ నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి, బాగ్‌అంబర్‌పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి, విజితారెడ్డి, జేడీ రాహుల్, పి.గిరిధర్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, జమీల్, మెట్టు ధన్‌రాజ్‌ను మంత్రి కేటీఆర్‌తో కలిపించారు. సీఎం కేసీఆర్‌తో మాట్లాడి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అంబర్‌పేటలో కాలేరు వెంకటేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారికి సూచించారు. ఇదిలా ఉండగా మూడు, నాలుగు రోజుల కిందట నల్లకుంట మాజీ కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవిరమేశ్ కూడా మంత్రి కేటీఆర్‌ను కలిశారు.



వెంకటేశ్వరకాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డితో ఎమ్మెల్యే దానం నాగేందర్

## ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పిస్తాం

- మన్నె గోవర్ధన్‌రెడ్డికి న్యాయం చేస్తాం : ఎమ్మెల్యే దానం నాగేందర్

బంజారాహిల్స్, నవంబర్ 1 : తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాయకులందరికీ సముచితమైన స్థానం లభించాలన్నదే తన అభిప్రాయమని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. తన భర్త మన్నె గోవర్ధన్‌రెడ్డికి ఖైరతాబాద్ నియోజకవర్గం టికెట్ రాకపోవడంతో గత కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న వెంకటేశ్వరకాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి బుధవారం ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కలిశారు. కార్యకర్తలను సమన్వయం చేసుకొని రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో బీఆర్‌ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. డివిజన్‌లోని కార్యకర్తలందరూ ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొని గత ఎన్నికలతో పోలిస్తే మరింత ఎక్కువ మెజార్టీ బీఆర్‌ఎస్ పార్టీకి వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ ఖైరతాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మన్నె గోవర్ధన్‌రెడ్డి తనకు ఎమ్మెల్యే టికెట్ కావాలని కోరుకోవడంలో తప్పులేదన్నారు. అయితే పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు తనకు టికెట్ లభించిందని, గత కొన్ని రోజులుగా బీఆర్‌ఎస్ పార్టీ పెద్దలు మన్నె గోవర్ధన్‌రెడ్డితో మాట్లాడి ఆయనకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 200మందికి పైగా తెలంగాణ ఉద్యమం కోసం కష్టపడి పని చేసిన వారు ఉన్నారని, ఎన్నికలు ముగిసిన వెంటనే వారికి సముచితమైన స్థానాలను కల్పించడం తన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా విభాగం అధ్యక్షురాలు మాధవి, నాయకులు బరిగెల వెంకటస్వామి, ఆంథోనీ పాల్గొన్నారు.

## సికింద్రాబాద్‌కు రెండు వందే సాధరణ రైళ్లు

సిటీబ్యూరో, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ) : దేశ వ్యాప్తంగా త్వరలో ప్రారంభం కానున్న వందే సాధారణ రైళ్లలో భాగంగా సికింద్రాబాద్ నుంచి రెండు రైళ్లను ప్రారంభించనున్నారు. కేంద్ర రైల్వే శాఖ ఆధ్వర్యంలో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

### తిరుపతి-హౌరా వన్‌టైమ్ ప్రత్యేక రైలు

ఎస్‌సీఆర్ ఆధ్వర్యంలో తిరుపతి-హౌరా రైల్వే స్టేషన్ల మధ్యలో వన్‌టైమ్ ప్రత్యేక రైలు ఏర్పాటు చేస్తూ బుధవారం రైల్వే అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

### నాలుగు రైళ్లు పునరుద్ధరణ..

దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆధ్వర్యంలో నాలుగు రైల్వే స్టేషన్ల మధ్యలో నిలిచిపోయిన నాలుగు రైళ్లను తిరిగి పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ నెల 2 నుంచి దాండ్-నిజామాబాద్, నిజామాబాద్-పూణే, నిజామాబాద్-పందాపూర్ స్టేషన్ల మధ్య రైళ్లు పునరుద్ధరణ ఉంటుందని తెలిపారు.

# టీటీడీపీ నాయకులపై కేసులు

- ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో గొడవపై ఫిర్యాదులు

బంజారాహిల్స్, నవంబర్ 1: తెలంగాణ రాష్ట్రంలో పోటీ చేయవద్దని నిర్ణయం తీసుకున్న సందర్భంగా గత నెల 29న బంజారాహిల్స్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో జరిగిన సమావేశం సందర్భంగా తెలుగు తమ్ముళ్ల మధ్య చోటు చేసుకున్న గొడవలపై వచ్చిన ఫిర్యాదులతో బంజారాహిల్స్ పోలీసులు కేసులు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. గత నెల 29న టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో నిర్వహించిన టీడీపీ ముఖ్య నాయకుల సమావేశంలో చంద్రబాబుకు అనుకూల, వ్యతిరేక వర్గాలుగా చీలిపోయిన నాయకులు బాహాబాహీకి దిగిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో కాసాని జ్ఞానేశ్వర్‌తో పాటు నాయకులు భిక్షపతి ముదిరాజ్, ప్రకాశ్ ముదిరాజ్, రవీంద్రా చారి తదితరులు తనపై దాడి చేశారంటూ గోషామహల్‌కు చెందిన టీటీడీపీ నేత డా.ఏఎస్.రావు మంగళవారం రాత్రి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తదితరులపై ఐపీసీ 323, 290, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కాగా, పార్టీ నుంచి సస్పెండ్ అయిన డా.ఏఎస్.రావు సమావేశంలోకి వచ్చి పార్టీ జాతీయ కమిటీ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరించడంతో పాటు తమపై దాడికి పాల్పడ్డాడని పేర్కొంటూ గోషామహల్ టీడీపీ ఇన్‌చార్జి ప్రశాంత్ యాదవ్ మరో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు డా.ఏఎస్.రావు, తదితరులపై ఐపీసీ 323, 290, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## స్వల్పంగా తగ్గిన ఉష్ణోగ్రతలు

సిటీబ్యూరో, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ): గ్రేటర్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గాయి. అదే సమయంలో ఆగ్నేయ దిశ నుంచి తెలంగాణ వైపునకు వీస్తున్న కిందిస్థాయి గాలుల ప్రభావంతో రాత్రి ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరిగాయి. బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 30.7 డిగ్రీలు, కనిష్ఠం 22.1డిగ్రీలు, గాలిలో తేమ 52 శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.


HDFC BANK
We understand your world

హెడ్ ఆఫీస్: HDFC బ్యాంక్ హౌస్, సేనాపతి బపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి-400013
రీజనల్ ఆఫీస్ : డిపార్ట్‌మెంట్ ఫర్ స్పెషల్ ఆపరేషన్స్, ఇం.నం. 6-3-246 మరియు 6-3-244/A, 3వ అంతస్తు, రొక్సానా పల్లాడియం, రోడ్ నం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034

**ఇ-వేలం అమ్మకం ప్రకటన**

**స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంక్‌కు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన {రూల్ 9(1) రిఫర్ చేయండి}**

రుణగ్రహీత, హామీదారు(లు)/తనఖాదారు(లు) నుండి **HDFC బ్యాంక్ లిమిటెడ్**కు దిగువ తెలిపిన బకాయి మొత్తాలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా HDFC బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖా పెట్టిన, **HDFC బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారిచే భౌతిక/నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా, అక్కడ ఏమున్నదో అదే మరియు ఎటువంటి ఆవలంబనలేని ప్రాతిపదికన" 07-12-2023**న విక్రయించబడతాయని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా డిపాజిట్‌తోసహా రుణగ్రహీత మరియు హామీదారు(లు)/తనఖాదారు(లు)ల వివరాలు దిగువ తెలియజేయబడినవి. దిగువ తెలిపిన ఆస్తుల అమ్మకం వెబ్ పోర్టల్: **https://www.bankeauctions.com** ద్వారా ఇ-వేలం విధానం ద్వారా నిర్వహించబడుతుంది.

**స్థిరాస్తుల వివరణ/ఖాతా/మొత్తం/బయానా/మొ॥ వివరాలు**

**శాఖ పేరు & ఖాతా: M/s HDFC బ్యాంక్ లిమిటెడ్, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ**
**M/s శ్రీ బాలాజీ సిమెంట్ అండ్ పవర్ లిమిటెడ్** గతంలో M/s సౌత్ ఇండియా సిమెంట్స్ లిమిటెడ్‌గా పిలువబడేది

**రుణగ్రహీత & హామీదారు(లు)/తనఖాదారు(లు) పేరు: 1. M/s శ్రీ బాలాజీ సిమెంట్ అండ్ పవర్ లిమిటెడ్** గతంలో M/s సౌత్ ఇండియా సిమెంట్స్ లిమిటెడ్‌గా పిలువబడేది, ఇంటి నం. 6-3-668/10/66, దుర్గానగర్ కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం 500082. ఫోన్ నం. 8886633027, 9848051825, ఇమెయిల్ ఐడి: southindiacementslimited@gmail.com, siclmalkhed@gmail.com మరియు **M/s శ్రీ బాలాజీ సిమెంట్ అండ్ పవర్ లిమిటెడ్** గతంలో M/s సౌత్ ఇండియా సిమెంట్స్ లిమిటెడ్‌గా పిలువబడేది, సర్వే నం. 367, గ్రామం మళ్ఖేడ్, సేడం తాలూకా, కలబురిగి జిల్లా, సేడం, గుల్బర్గా, కర్ణాటక-585317, ఫోన్ నం. 08441-287254, ఇమెయిల్ ఐడి: southindiacementslimited@gmail.com, siclmalkhed@gmail.com. **2. శ్రీ V.S.R. అంజనేయులు వట్టెం** తండ్రి లేటు శ్రీ శ్రీమన్నారాయణ మూర్తి వట్టెం, ఇం.నం. 5-5-81/12/B, ప్లాట్ నం.60, సాయిబాబా కాలనీ, మెట్రో వెనుక, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500072, ఫోన్ నం. 8886633027, 9848051825. **3. శ్రీమతి వట్టెం వెంకటనాగలక్ష్మి** భర్త శ్రీ వట్టెం వెంకట సీతారామాంజనేయులు, ఇం.నం. 5-5-81/12/B, ప్లాట్ నం.60, సాయిబాబా నగర్ కాలనీ, కూకట్‌పల్లి, మెట్రో వెనుక, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500072, ఫోన్ నం. 9848051825, 9502991919, 9703696662. **4. శ్రీ ఉమాశంకర్ నెంద్రగంటి** తండ్రి శ్రీ V.S.S. నెంద్రగంటి, డి.నం. 2-250/G2, విజయ వినాయక ఎన్‌క్లేవ్, స్ట్రీట్ నం.4, వాణినగర్, వాణినగర్ వెల్ఫేర్ అసోసియేషన్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500047. **5. శ్రీ కృష్ణమోహన్ నెంద్రగంటి** తండ్రి లేటు శ్రీ సర్వయ్య నెంద్రగంటి, ఇం.నం. 6-3-668/10/66, దుర్గానగర్ కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500082, ఫోన్ నం. 9703219073. **డిమాండ్ నోటీసు ప్రకారం రాబట్టుకోవాల్సిన మొత్తం: 31.03.2023 నాటికి రూ. 12,82,20,129.80 (పన్నెండు కోట్ల ఎనభై రెండు లక్షల ఇరవైవేల నూట ఇరవై తొమ్మిది రూపాయల ఎనభై పైసలు మాత్రమే)** మరియు చెల్లింపు తేది వరకు దానిపై తదుపరి వడ్డీ, అపరాధ వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు

**అధీకృత అధికారి పేరు/ఫోన్ నెం./ఇ-మెయిల్ ID: శ్రీ సుఖవాసి శ్రీకాంత్/9948665364/sukhavasi.srikanth@hdfcbank.com**

| క్ర. సం. | ఆస్తి(ఆస్తుల) వివరణ | ఆస్తి తనఖాదారు & హామీదారుల పేరు | రిజర్వు ధర | బయానా డిపాజిట్ (EMD) |
|---|---|---|---|---|
| 1 | **ఆస్తి-1:** రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, కూకట్‌పల్లి గ్రామం మరియు మున్సిపాలిటీ, శ్రీ సాయిబాబా కాలనీ వద్దగల సర్వే నం.లు 454/A, 454/AA మరియు 454/Eలోని ప్లాట్ నం.లు 62 & 63పై ఇంటి నంబర్లు 5-5-35/304/3/A మరియు 5-5-35/304/4/Aలో నిర్మించిన, 38.00 చ.గజాల విస్తీర్ణం అవిభాజ్య వాటాభూమితో (778.00 చ.గజాలలో) కార్‌పార్కింగ్ ఏరియా 80 చ.అడుగులు మరియు పార్కింగ్ నం.1 మరియు 1000 చ.అడుగుల బిల్టప్ ఏరియాతో (కామన్ ఏరియాతో సహా) స్వప్న సూర్య ఉడ్‌ల్యాండ్‌లో ఫ్లాట్ నం. 101 (మొదటి అంతస్తులో) మొత్తం. **సరిహద్దులు: భూమి సరిహద్దులు:** ఉత్తరం: 30 అ.వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం. 61పై ఇల్లు, తూర్పు: 30 అ. వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం. 74 & 75పై ఇల్లు., **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ & లిఫ్ట్, తూర్పు: ఖాళీ, పడమర: కారిడార్. | శ్రీ V.V.S.R. ఆంజనేయులు | రూ .51,50,000/- (యాభై ఒక్క లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) | రూ. 5,15,000/- (ఐదు లక్షల పదిహేను వేల రూపాయలు మాత్రమే) |
| 2 | **ఆస్తి-2:** రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, కూకట్‌పల్లి గ్రామం మరియు మున్సిపాలిటీ, శ్రీ సాయిబాబా కాలనీ వద్దగల సర్వే నం.లు 454/A, 454/AA మరియు 454/Eలోని ప్లాట్ నం.లు 62 & 63పై ఇంటి నంబర్లు 5-5-35/304/3/A మరియు 5-5-35/304/4/Aలో నిర్మించిన, 39.00 చ.గజాల విస్తీర్ణం అవిభాజ్య వాటాభూమితో (778.00 చ.గజాలలో) కార్‌పార్కింగ్ ఏరియా 80 చ.అడుగులు మరియు పార్కింగ్ నం.5 మరియు 1015 చ.అడుగుల బిల్టప్ ఏరియాతో (కామన్ ఏరియాతో సహా) స్వప్న సూర్య ఉడ్‌ల్యాండ్‌లో ఫ్లాట్ నం. 103 (మొదటి అంతస్తులో) మొత్తం. **సరిహద్దులు: భూమి సరిహద్దులు:** ఉత్తరం: 30 అ.వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం. 61పై ఇల్లు, తూర్పు: 30 అ. వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం. 74 & 75పై ఇల్లు., **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: స్టెయిర్‌కేస్ &ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: కారిడార్ & ఖాళీ, పడమర: ఖాళీ. | శ్రీమతి V.V. నాగలక్ష్మి | రూ .52,30,000/- (యాభై రెండు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) | రూ .5,23,000/- (ఐదు లక్షల ఇరవైమూడు వేల రూపాయలు మాత్రమే) |
| 3 | **ఆస్తి-3:** రంగారెడ్డి జిల్లా, బాలానగర్ మండలం, కూకట్‌పల్లి గ్రామం మరియు మున్సిపాలిటీ, శ్రీ సాయిబాబా కాలనీ వద్దగల సర్వే నం.లు 454/A, 454/AA మరియు 454/Eలోని ప్లాట్ నం.లు 62 & 63పై ఇంటి నంబర్లు 5-5-35/304/3/A మరియు 5-5-35/304/4/Aలో నిర్మించిన, 38.00 చ.గజాల విస్తీర్ణం అవిభాజ్య వాటాభూమితో (778.00 చ.గజాలలో) కార్‌పార్కింగ్ ఏరియా 80 చ.అడుగులు మరియు పార్కింగ్ నం.7 మరియు 1005 చ.అడుగుల బిల్టప్ ఏరియాతో (కామన్ ఏరియాతో సహా) స్వప్న సూర్య ఉడ్‌ల్యాండ్‌లో ఫ్లాట్ నం. 104 (మొదటి అంతస్తులో) మొత్తం. **సరిహద్దులు: భూమి సరిహద్దులు:** ఉత్తరం: 30 అ.వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం. 61పై ఇల్లు, తూర్పు: 30 అ. వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం. 74 & 75పై ఇల్లు., **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: స్టెయిర్‌కేస్ &ఖాళీ, తూర్పు: కారిడార్ , పడమర: ఖాళీ. | శ్రీ V.V.S.R. ఆంజనేయులు | రూ .51,80,000/- (యాభై ఒక్క లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే) | రూ .5,18,000/- (ఐదు లక్షల పద్దెనిమిది వేల రూపాయలు మాత్రమే) |

| రిజర్వు ధర | బయానా డిపాజిట్ (EMD) | బిడ్ పెంపుదల మొత్తం | తనిఖీ తేది మరియు సమయం | బిడ్ల స్వీకరణకు చివరి తేది | ఇ-వేలం తేది/సమయం |
|---|---|---|---|---|---|
| **ఆస్తి-1: రూ. 51,50,000/-** (యాభై ఒక్క లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) | **రూ. 5,15,000/-** (ఐదు లక్షల పదిహేను వేల రూపాయలు మాత్రమే) | **రూ. 50,000/-** (యాభై వేల రూపాయలు మాత్రమే) | 02-12-2023 ఉ॥ 11.00 గం. నుండి మ॥ 02.00 గం. మధ్య | 05-12-2023 సా॥ 04.00 గం. వరకు | **07-12-2023, ఉ॥ 11.00 గం. నుండి మ॥ 2.00 గం. వరకు (5 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్‌తో)** |
| **ఆస్తి-2: రూ. 52,30,000/-** (యాభై రెండు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) | **రూ. 5,23,000/-** (ఐదు లక్షల ఇరవైమూడు వేల రూపాయలు మాత్రమే) | **రూ. 50,000/-** (యాభై వేల రూపాయలు మాత్రమే) | 02-12-2023 ఉ॥ 11.00 గం. నుండి మ॥ 02.00 గం. మధ్య | 05-12-2023 సా॥ 04.00 గం. వరకు | **07-12-2023, ఉ॥ 11.00 గం. నుండి మ॥ 2.00 గం. వరకు (5 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్‌తో)** |
| **ఆస్తి-3: రూ. 51,80,000/-** (యాభై ఒక్క లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే) | **రూ. 5,18,000/-** (ఐదు లక్షల పద్దెనిమిది వేల రూపాయలు మాత్రమే) | **రూ. 50,000/-** (యాభై వేల రూపాయలు మాత్రమే) | 02-12-2023 ఉ॥ 11.00 గం. నుండి మ॥ 02.00 గం. మధ్య | 05-12-2023 సా॥ 04.00 గం. వరకు | **07-12-2023, ఉ॥ 11.00 గం. నుండి మ॥ 2.00 గం. వరకు (5 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్‌తో)** |

**నియమ నిబంధనలు**

1. ఇ-వేలం **"ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు ఎటువంటి ఆవలంబనలేని ప్రాతిపదికన"** నిర్వహించబడును.
2. ఆసక్తిగల బిడ్డర్లు తమ బయానా వివరాలు మరియు డాక్యుమెంట్లను లాగిన్ ID మరియు పాస్‌వర్డ్ ద్వారా వెబ్ పోర్టల్: **https://www.bankeauctions.com** (యూజర్ ID మరియు పాస్‌వర్డ్‌లను **https://www.bankeauctions.com** వద్ద తమ పేరు నమోదు చేసుకుని ఉచితంగా పొందవచ్చును) దాఖలు చేయాలి. బయానాను దిగువ ఖాతా నెం. 57500000904261, ఖాతా పేరు: DFSO Transitory Account, లబ్దిదారు పేరు: **HDFC బ్యాంక్ లిమిటెడ్,** IFSC కోడ్ : HDFC0000240 పేరున NEFT/RTGS ద్వారా లేదా **HDFC బ్యాంక్ లిమిటెడ్,** ఖాతా నెం. 57500000904261 పేరున తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పై టేబుల్‌లో తెలిపిన తేదీలలో సా॥ 4.00 గం.కు లేదా ఆలోగా చెల్లించాలి. బయానా మొత్తంగా చెక్కులు అంగీకరించబడవని గమనించగలరు.
3. అధీకృత అధికారి ఉత్తమ సమాచారం మరియు పరిజ్ఞానం మేరకు ఆస్తిపై బ్యాంక్ రికార్డ్ ప్రకారం తాకట్టు రుణభారాలు అనగా ఆస్తి పన్నులు, సొసైటీ బకాయిలు మొదలైనటువంటి చట్టబద్ధ బకాయిలు లేవు. అయితే, బ్యాంక్ ఏవేని ప్రస్తుత/గతంలోని/భవిష్యత్ బకాయిగల చట్టబద్దంకాని బకాయిలు/చట్టబద్ధ బకాయిలు/తాకట్టు రుణభారాలు/పన్ను బకాయిలు/విద్యుత్ బకాయిలు/ఆస్తి పన్ను కొరకు బాధ్యత వహించదు. కాగోరు బిడ్డర్లు ఆస్తి/ఆస్తుల యొక్క టైటిల్, తాకట్టు రుణభారాలకు సంబంధించి తమ స్వతంత్ర విచారణలు మరియు తనిఖీ చేసుకోవాలి మరియు సంతృప్తి చెందాలి. **ఆస్తులను పైన తెలిపిన తేదీలు, సమయాలలోనే తనిఖీ చేసుకోవాలి.**
4. బయానా డిపాజిట్ చేసిన మరియు లాగిన్ ID & పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకొనుట, డేటా అప్‌లోడింగ్, బిడ్ దాఖలు చేయుట, ఇ-బిడ్డింగ్ ప్రాసెస్‌పై శిక్షణ మొదలైన వాటికి సహాయం అవసరమైన కాగోరు బిడ్డర్లు సంప్రదించండి మా సర్వీస్ ప్రొవైడర్ **M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, చిరునామా: ప్లాట్ నెం. 301, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్ 2, గుర్గావ్, హెల్ప్‌లైన్ నెంబర్లు 0124-4302020 / 21 / 22 / 23 / 24, శ్రీ ధరణి కృష్ణ మొబైల్: 9948182222. హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ID: andhra@c1india.com** మరియు ఏదేని ఆస్తి సంబంధిత విచారణ కొరకు పనిరోజులలో కార్యాలయ వేళలలో పైన తెలిపిన విధంగా అధీకృత అధికారిని సంప్రదించవచ్చు (ఉ॥ 10.00 గం. నుండి సా॥ 5.00 గం.).
5. అత్యధిక బిడ్ **HDFC బ్యాంక్ లిమిటెడ్** ఆమోదానికి లోబడి వుంటుంది. ఎట్టి కారణాలు తెలుపకుండా స్వీకరించిన ఏవేని లేదా అన్ని ఆఫర్లు/బిడ్లను అంగీకరించుటకు/తిరస్కరించుటకు లేదా వేలం/అమ్మకాన్ని రద్దు చేయుటకు అధీకృత అధికారి హక్కు కలిగి వున్నారు. వారి నిర్ణయం తుదిగా వుంటుంది మరియు దానికి కట్టుబడి వుండాలి.

**(గమనిక: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) క్రింద నోటీసు ఇప్పటికే 27-09-2023న జారీ చేయబడినది)**
**(సవివరమైన నియమ నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ www.hdfcbank.com మరియు www.bankeauctions.com దర్శించండి)**

**తేది: 02-11-2023**
ప్రదేశం: హైదరాబాద్

**అధీకృత అధికారి,**
HDFC బ్యాంక్ లిమిటెడ్.